స్వేచ్ఛగా ఓటుహక్కు వినియోగించుకోండి

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్పీ రక్షితామూర్తి

వనపర్తి టౌన్/గోపాల్‌పేట, నవంబర్ 27 : ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు విని యోగి చక్రో వాలని ఎస్పీ రక్షితా ముర్తి అన్నారు. సోమ వాలం జిల్లా కేంద్రంలో పోలీస్ కవాతు నిర్వహిం చారు. మర్రికుంట నుంచి కొత్త బస్టాండ్, రాజీవ్‌చౌక్, ఇందిరా పార్కు, కమాన్ చౌరస్తా, అంబేడ్కర్ చౌరస్తా మీదుగా కవాతును నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ప్రలో భాలు, భయభ్రాంతు లకు గురికాకుండా తమ ఓటుహక్కును స్వేచ్ఛగా విని యోగించుకోవాల న్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసునివ్వకుండా పోలీ స్‌శాఖ భద్రత, భరో సాను కల్పిస్తుందన్నారు. అలాగే గోపాల్‌పేట మండల కేంద్రంతోపాటు తాడిపర్తి, బుద్దారంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. కార్య క్రమంలో ఎస్సైలు జయన్న, యుగం ధర్‌రెడ్డి ఉన్నారు.

ఎన్నికలకు ఉత్తరప్రదేశ్ పోలీస్ బలగాలు

అసెంబ్లీ ఎన్నికలు శాంతియుతంగా నిర్వహించేం దుకు ఉత్తరప్రదేశ్ రాష్ట్ర ఆర్మ్‌డ్ పోలీస్ బల గాలు, సిబ్బందితో ఎస్పీ రక్షితామూర్తి సోమ వాలం సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నవంబర్ 30వ తేదీ నుంచి అసెంబ్లీ ఎన్నికలకు సంబం ధించి విధి విధానాలపై సూచ నలు చేశారు. అవాంఛనీయ సంఘటనలు జరు గకుండా నియంత్రిం చ డమే లక్ష్యంగా ఓటర్లు భయాందోళనలకు గురికాకుండా తమ ఓటుహ క్కును స్వేచ్ఛగా వేసేం దుకు పట్టణంలో ఫ్లాగ్ మార్చ్ , రూట్ మార్చ్ నిర్వ హించినట్లు తెలిపారు. 7 కంపెనీలు, 700 మంది పోలీస్ బల గాలు ఉన్నా యని చెప్పారు. కార్యక్రమంలో ఏఎస్పీ రామదాస్ తేజావత్, డీఎస్పీ ఆనంద్‌రెడ్డి, సీఐ రత్నం, శ్రీనివాస్, అప్పలనాయుడు, ఉత్తరప్రదేశ్ డిప్యూటీ సూపరిం టెం డెంట్ ఆఫ్ పోలీస్ పర్వేజ్ అలాం, దినేశ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్తీక సోమవార పూజలు

శ్రీశైలం, నవంబర్ 27 : శ్రీశైల మహా క్షేత్రంలో పరమశివుడికి ప్రీతికర మైన కార్తీక మాసంలో శాస్త్రోక్త పూజలు ఘనంగా జరి పిస్తున్నట్లు ఈవో పెద్ది రాజు చెప్పారు. కార్తీక మాసం రెండో సోమవారం స్వామిఅమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించి సాయంకాలం పుష్కరిణి వద్ద లక్షదీపార్చన, పుష్కరిణికి దశవిధ హారతులను జరి పించినట్లు ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ రెడ్డివారి చక్ర పాణి రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు వీరన్న, మార్కం డేయశర్మ అధికారులు సిబ్బందితో పాటు ధర్మ కర్తల మండలి సభ్యులు, ఈఈ రామకృష్ణ, పీఆర్‌వో శ్రీనివాస రావు, శ్రీశై లప్రభ సంపాదకుడు అనిల్‌కు మార్, ఏఈవోలు మోహన్, హరి దాస్, ఆలయ భద్రతా ధికారి అయ్యన్న పాల్గొన్నారు.

సామూహిక సత్యనారాయణస్వామి వ్రతాలు

వనపర్తి టౌన్, నవంబర్ 27 : జిల్లా కేంద్రంలోని పలు ఆలయాల్లో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని సామూ హిక వ్రతాలను సోమవారం నిర్వహిం చారు. జిల్లా కేంద్రంలోని వెంక టేశ్వర ఆలయం, రామాలయం, శివాలయం తదితర ఆల యాల్లో కార్తీక పౌర్ణమి నిర్వహిం చారు. సామూ హిక సత్యనా రాయణ వ్రతాలు, దీపా రాధ తదితర పూజ కార్యక్ర మాలు చేప ట్టారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహిం చారు. కార్య క్రమంలో ఆలయ ధర్మకర్త రఘునా థూర్యులు, అర్చకులు పాల్గొన్నారు.

ఘనంగా గురునానక్ జయంతి

వనపర్తి టౌన్, నవంబర్ 27 : జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళా శాల ఆవర ణలో సోమ వాలం సిక్కు మత స్థాపకుడు గురునానక్ జయం తిని టీజేఏసీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. గురునానక్ చిత్రప టానికి పూల మాలలు వేసి నివా ళులర్పిం చారు. ఈ సందర్భంగా ప్రజా వాగ్గేయ కారుడు రాజరాంప్రకాశ్ మాట్లాడుతూ సిక్కు మత స్థాపకుడు గురునానక్ 1469 సంవత్సరంలో కార్తీక పౌర్ణమి రోజున జన్మిం చాడని నాటి నుంచి పౌర్ణమి నాడు ఆయన జయంతి వేడుకలను సిక్కు మత స్థులు నిర్వహి స్తా రన్నారు. ఏకేశ్వర ఆరా ధన, విగ్రహ రాధన, సత్యం, అహింస మార్గంలో నడవాలని ఆయన ప్రభో ధించా లని, మహి ళలను గౌర వించా లని, సమా నత్వం, సోదర భావం మొదలైన ఆధ్యాత్మిక చింతన సందేశాలు ఇచ్చి సమాజ మార్పు కోసం ఎంతో కృషి చేశారన్నారు.

గురునానక్ జయంతిని నిర్వహిస్తున్న టీజేఏసీ నాయకులు

ఎన్నికలకు చకచకా ఏర్పాట్లు

- 296 పోలింగ్ కేంద్రాలు
- 16మంది నోడల్ అధికారులు
- 28మంది సెక్టార్ ఆఫీసర్లు

ఎన్నికల విధులపై ఇటీవల అధికారులకు సూచనలు చేస్తున్న కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

వనపర్తి, నవంబర్ 27 (నమస్తే తెలం గాణ): అసెంబ్లీ ఎన్నికల కోసం అధికారులు చక..చకా ఏర్పాట్లను పూర్తి చేస్తున్నారు. ఇందుకు అవసర మైన సిబ్బంది, సామగ్రిని సిద్ధం చేసిన కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ చివరగా మిగి లిన పనులపై దృష్టి సారిం చారు. వనపర్తి నియోజకవర్గం లోని 7 మండలాల్లో ఎన్నికల నిర్వహణకు అవసరమైన వాటిని ఇప్పటికే పూర్తి చేశారు. ఎన్నికల ప్రచా రాలు చివరి దశలో వాడీవేడిగా కొనసా గుతుండగా, నేడు ప్రచారం పరి సమాప్తం కానున్న నేపథ్యంలో పోలింగ్ వైపు అందరి చూపు వెళ్తున్నది.

296 పోలింగ్ కేంద్రాలు..

నియో జకవర్గంలోని రెండు మున్సిపా లిటీలు, ఏడు మండలాల్లో 296 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు దిశగా అధికార యంత్రాంగం సమా యత్త మైంది. అలాగే 296మంది బీఎల్‌వోలు, అలాగే పీవోలు 296, ఏపీవోలు 296, వోపీవోలు 592మంది సిబ్బం దిని కేటా యించారు. నోడల్ అధికారులుగా 16మంది, సెక్టార్ అధికారులుగా 28మందిని నియమిం చారు. అలాగే మరో నాలుగు ఫ్లయింగ్ స్క్వాడ్స్ బృందాలను ఏర్పాటు చేశారు. కాగా పోలింగ్ కేంద్రాలకు సరిపడా 296ఈవీఎంలను సిద్ధం చేయగా, మరో 82 ఈవీఎంలను రిజర్వుగా ఉంచగా, మొత్తం 378 ఈవీఎంలు విని యోగి చున్నారు. నియో జకవర్గంలో మొత్తం 2,71,152మంది ఓటర్లుండగా, వీరిలో పురు షులు లక్షా 35,655 మంది, మహి ళలు లక్షా 35,491మంది, ఇతరులు ఆరు గురు ఉన్నారు.

సిబ్బంది సమాయత్తం..

అసెంబ్లీ ఎన్నికలను క్షేత్ర స్థాయిలో ఎప్పటికప్పుడు అధి కార యంత్రాంగం ఉరుకుల పరుగులతో పూర్తి చేస్తున్నారు. ఉన్న తాధికారుల పర్యవేక్షణలు, పరిశీలనలు పోలింగ్ గడువు సమీపిస్తున్న తరుణంలో మరింతగా జోరందుకు న్నాయి. ఎన్నికలకు అవసర మైన సిబ్బందిని సమన్వయం చేస్తూ ఎక్కడా లోటుపాట్లు రాకుండా తగిన జాగ్రత్తలు తీసు కుంటున్నారు. సమస్యాత్మక గ్రామాల్లో సీసీ కెమెరాలతో నిఘా ఏర్పాట్లు చేస్తున్నారు. పోలింగ్ బూత్ స్థాయి నుంచి జిల్లా ఎన్నికల అధికారి వరకు ప్రవర్తనా నియమావళి మేరకు నడుచుకునే విధంగా పలు దఫాలుగా శిక్షణలను పూర్తి చేశారు. ఎక్కడైనా సమ స్య తలెత్తితే సొంత నిర్ణయా లకు అవకాశం లేకుండా జాగ్రత్తలు తీసుకునేలా చర్యలకు శ్రీకారం చుట్టారు. ఎన్నికల్లో నిబం ధనలు ఉల్లంఘిస్తే చట్ట పర మైన చర్యలు తప్పవని పలు సమీక్షల్లో కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ హెచ్చరికలు చేశారు. ఇదిలా ఉంటే ప్రతి ఓటరుకు పోలింగ్ చిట్టీలను అందించే చర్యలను కేంద్ర ఎన్నికల సంఘం ప్రాధాన్యతగా తీసుకున్నది. ఈ ప్రక్రి యను గ్రామాల్లోని బీఎల్‌వో ద్వారా పంపిణీతో పూర్తి చేయించారు. కార్యక్ర మాన్ని నోడల్ అధికారుల పర్యవేక్ష ణలో నిర్వహించారు. ఇలా అన్ని కార్యక్ర మాలను పూర్తి చేసుకుని అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు జిల్లా అధికార యంత్రాంగం సమా యత్త మైంది.

జిల్లా కేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాంగ్రెస్ నమ్మితే మొదటికే మోసం

వనపర్తి, నవంబర్ 27 : కాంగ్రెస్‌ను నమ్మితే నట్టేట ముంచుతారని, ప్రజలు ఆలో చించి ఓటు వేయాలని బీఆర్ఎస్ నాయకులు కోరారు. సోమ వాలం బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతై పట్టణంలో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అమలుకు సాధ్యం కాని హామీలతో ప్రజలను మభ్యపెట్టాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్‌కు అధికారం అప్పగిస్తే మళ్లీ అంధకారం చేస్తా రని, ప్రజలు ఆలో చించి ఓటు వేయాలని కోరారు. బీఆర్ఎస్ హయాంలో పదేండ్లలోనే ఊహించని అభివృద్ధి చేశామని తెలిపారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశంలో ఎక్కడా లేవని, బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపించాలని కోరారు.

అన్ని సదుపాయాలు కల్పించాలి

- కలెక్టర్ తేజస్‌నందలాల్ పవార్
- బ్యాలెట్ బాక్సుల ఏర్పాటుపై అధికారులతో సమావేశం

వనపర్తి, నవంబర్ 27 : జిల్లా కేంద్రం సమీపంలోని చిట్యాల ఏఎంసీ వ్యవ సాయ మార్కెట్ గోదాం వద్ద బ్యాలెట్ బాక్స్‌ల తర లింపునకు ఏర్పాట్లు పకడ్బందీగా చేప డుతున్నట్లు కలెక్టర్ తేజస్‌నం దలాల్ పవార్ అన్నారు. సోమ వాలం ఏఎంసీ వ్యవ సాయ మార్కెట్ గోదాం వద్ద చేపట్టిన రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంటర్లో ఎన్నికల ఏర్పాట్ల పనులను కలెక్టర్ పరి శీలిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ రోజు సెక్టోరియల్ అధికారులు, ప్రొసీడింగ్ అధికారులు, సహా యక ప్రొసీడింగ్ అధికారులకు రిసెప్షన్, డిస్ట్రిబ్యూషన్ సెంట ర్‌లో కావాల్సిన ఏర్పాట్లను చేయాలన్నారు. సెంటర్లో బారికేడ్లు, విద్యుత్ సరఫరా, టేబుల్ కౌంటర్ల ఏర్పాటు, వాహనాల పార్కింగ్, వాహనాల రవాణా సజావుగా చే ప ట్టాలన్నారు. ఎన్నికల్లో విధులు నిర్వహి స్తున్న సిబ్బందికి కావాల్సిన మౌలిక సదుపా యాలు ఉండేలా అన్ని ఏర్పాట్లను చేయాలని సంబం ధిత అధికారులను ఆదేశిం చారు. కార్యక్రమంలో వన పర్తి రిటర్నింగ్ అధికారి తిరుప తిరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

సెల్‌ఫోన్ అప్పగింత

గోపా లపేట, నవంబర్ 27 : మండలంలోని బుద్దారం గ్రామానికి చెందిన పానుగంటి రాజశేఖర్ రెండు నెలల కిందట గోపా లపేట సంతలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ మేరకు స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు సీఈఐఆర్ సాంకేతిక పరి జ్ఞా నాన్ని ఉప యోగించి సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. సోమ వాలం బాధితుడికి ఫోన్ అప్పగిం చినట్లు ఎస్సై వెంక టేశ్వర్లు తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461

PLOT FOR SALE

★EMI Plots in Jadcherla, MUDA Approved Layout గజం: రూ. 8,000/-లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి ఆతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో, రూ. 10,000/-కే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314453

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794